శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త



## పీడిత, అట్టడుగు వర్గాల హక్కుల కోసం పోరాటాలు చేసిన మహనీయుడు బాబుజగ్జీవన్‌రామ్

**- శాసనమండలిసభ్యులు, టీడీపీ జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర**



**నెల్లూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరులోని వేదాయపాలెం సెంటర్ వద్దనున్న బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో బాబుజగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహంతో పాటు జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పొలిట్‌బ్యూరో సభ్యులు, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, ఎస్సీ కమీషన్ సభ్యులు శ్రీపతి బాబు, రాష్ట్ర కార్యదర్శి జెన్నిరమణయ్య తదితర టీడీపీ నేతలతో కలిసి శాసనమండలి సభ్యులు నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు బీద రవిచంద్ర పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీద మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జ్యోతిరావుపూలే, జగ్జీవన్‌రామ్ వంటి మహనీయులు పుట్టిన పుణ్యమాసం ఏప్రిల్. భారతదేశంలో పీడిత వర్గాల కోసం పోరాటాలుచేసిన కీలక మార్పులకు నాంది పలికారు బాబుజగ్జీవన్‌రామ్ అన్నారు. బడుగుల హక్కులను కాపాడేందుకు సమాజాన్ని చైతన్య పరిచేందుకు బాబుజగ్జీవన్‌రామ్ ఉద్యమించారన్నారు. బాబుజగ్జీవన్‌రామ్ ఆశయాలను సాధించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

**- మీ కోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం**

**- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ మీకోసం. ఏపి.జివోవి.ఇన్ ద్వారా నమోదు చేసుకోవచ్చును. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించి సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్‌ను సంప్రదించవచ్చును. కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా, మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయడమైనది. అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## న్యాయ రంగంలో యువత ముందుకు సాగాలి

**- ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్**



**నెల్లూరు, జనవరి 5, ప్రభాతవార్త-వైద్యం** ఇటీవల జూనియర్ సివిల్ న్యాయాధికారిగా ఎంపికైన కావలికి చెందిన దరిశి వెంకట సత్య ధనుష, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సత్య ధనుషను అబ్దుల్ అజీజ్ శాలువాతో సత్కరించారు. అనంతరం అబ్దుల్ అజీజ్, సత్య ధనుషతో పాటు ఆమె తండ్రిని సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ న్యాయ రంగంలో యువత ముందుకు రావడం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని, న్యాయబద్ధత, నిజాయితీతో ప్రజలకు సేవ చేయాలని సూచించారు. అలాగే, గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులు ఎదిగి న్యాయ రంగంలో ఉన్నత స్థానాలను అధిరోహించడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. వారితో పాటు న్యాయవాదులు షాజీర్, సోహెల్ ఉన్నారు.

## బాబూజీ కి కాకాణి ఘన నివాళి



**నెల్లూరు రూరల్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని పురస్కరించుకుని సూళూరు పేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్యతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డా॥ కాకాణి గోవర్ధన్ రెడ్డి సామాజిక సమానత్వ యోధుడు బాబు జగ్జీవన్ రామ్ ప్రతి ఒక్కరం బాబు జగ్జీవన్ రామ్ అడుగుజాడల్లో నడుద్దాంరైతు పక్షపాతి బాబు జగ్జీవన్ రామ్ ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయంకుల వివక్షకు వ్యతిరేకంగా, అణగ వర్గాల హక్కుల కోసం జగ్జీవన్ రామ్ గారు చేసిన పోరాటం చిరస్మరణీయం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా బాబూజీ దేశంలో హరిత విప్లవానికి నాంది పలికారు తద్వారా దేశాన్ని ఆహార ధాన్యాల కొరత నుండి విముక్తి చేశారు రైతుల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలు నేటికీ ఆదర్శప్రాయంఅట్టడుగు వర్గాల నుండి వచ్చి దేశ అత్యున్నత పదవులను అధిరోహించిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకంసామాజిక న్యాయం, సమానత్వం కోసం బాబూజీ కన్న కలలను సాకారం చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి

## సముద్ర గస్తీపై ఐజీ తనిఖీ

**- జువ్వలదిన్నె పిషింగ్ హార్బర్‌ను సందర్శించిన వైజాగ్ ఐజీ గోపినాథ్ జెట్టి**

**- పట్టుబడిన తమిళనాడు బోట్లు పరిశీలన**

**- గస్తీ బోట్ లో సముద్రంలోకి వెళ్లి పరిశీలన**





**బిట్రగుంట ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బోగోలు మండలం జువ్వలదిన్నె పిషింగ్ హార్బర్ ను ఆదివారం వైజాగ్ ఐజీ, మెరైన్ ఇంచార్జ్ గోపినాథ్ జెట్టి సందర్శించారు. అనధికారికంగా ఏపీ సరిహద్దులోకి చేపల వేటకు వచ్చి పట్టుబడిన తమిళనాడు బోట్లు పిషింగ్ హార్బర్ వద్ద ఉంచగా వాటిని పరిశీలించారు. అనంతరం గస్తీ తిరుగుతున్న బోటులో సముద్రంలోకి వెళ్లి గస్తీ తీరును స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల జరిగిన పరిణామాలు, ఆ తదుపరి పోలీసు, మెరైన్, ఇతర శాఖలు తీసుకుంటున్న చర్యలను మెరైన్ డీఎస్పీ బాలిరెడ్డి ఐజీకి వివరించారు. పట్టుబడిన తమిళనాడు బోట్లును తరలించకుండా కాపలాకాచే గార్డులకు అక్కడ వసతులు కల్పించాలని ఐజీ అధికారులను ఆదేశించారు. అనంతరం ఐజీ మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్, కావలి, నాయుడుపేట డీఎస్పీలు ఘట్టమనేని శ్రీనివాసరావు,శ్రీధర్, చెంచుబాబు, ,ఎస్బీ డీఎస్పీ వెంకటేశ్వర్లు, మెరైన్ సీఐ లు మాలకొండయ్య, శివన్నారాయణ, శేషయ్య, మెరైన్ ఎస్సైలు జానకిరాం రెడ్డి, కిషోర్ బాబు, మత్స్య శాఖ, అటవీ, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కండలేరులో 46.020 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో ఆదివారం ఉదయానికి 46.020 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు. జలాశయం నుండి లో లెవల్ స్లూయిస్ ద్వారా 100 క్యూసెక్కులు,కండలేరు హెడ్ రెగ్యులేటం ద్వారా 380 క్యూసెక్కుల చోప్పున మొత్తం 480 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

# మత్స్యకారుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- రాష్ట్ర తీర ప్రాంత మత్స్యకారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం**

**- గస్తి కోసమే అధునాతన 650 హార్స్ పవర్ కలిగిన 4 బోట్ల కొనుగోలుకు నిర్ణయం**

**- రాష్ట్ర మైన్స్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి**



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త** రాష్ట్రంలోని తీర ప్రాంత మత్స్యకారుల సమస్యల శాశ్వత పరిష్కారానికై కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర మైన్స్, ఎక్సైజ్ శాఖామాత్యులు కొల్లు రవీంద్ర తెలిపారు.ఆదివారం నెల్లూరు జిల్లా కలెక్టరేట్లో పుదుచ్చేరి, తమిళనాడు రాష్ట్రాల మత్స్యకారుల నుండి రాష్ట్రంలోని ముఖ్యంగా నెల్లూరు జిల్లాలోని మత్స్యకారులకు ఎదురవుతున్న సమస్యల గురించి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర, శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, కోస్టల్ సెక్యూరిటీ ఐజి గోపినాథ్, జెట్టిలతో మంత్రి రవీంద్ర సమీక్షించారు. అనంతరం పాత్రికేయ సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడిస్తూ మత్స్యకారుల సమస్యల శాశ్వత పరిష్కారానికై కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ముఖ్యమంత్రి సైతం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి తగు ఆదేశాలు అందజేశారన్నారు. ఇప్పటికే మూడు గస్తీ బోట్లు సముద్రంలో నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నాయని, మరొక బోటును తిరుపతిలో ఈరోజు నుండి అందుబాటులో ఉంచామన్నారు. తమిళనాడు బోటులను దీటుగా ఎదుర్కొనే విధానంలో భాగంగా సముద్రంలో గస్తి కోసమై 650 హార్స్ పవర్ కలిగిన నాలుగు అధునాతన బోట్లను కొనుగోలు చేసేందుకు నిర్ణయించామన్నారు. మెరైన్ పోలీసు, రెవిన్యూ, మత్స్య, అటవీ, అగ్నిమాపక శాఖ తదితర శాఖలతో కూడిన గస్తి బృందం నిరంతరం సముద్ర తీర ప్రాంతంలో గస్తీ నిర్వహిస్తుందన్నారు. ఈ అధునాతన మెరైన్ బోట్లు 40 నుండి 50 కిలోమీటర్ల స్పీడ్‌తో ప్రయాణించే విధంగా ఉంటాయన్నారు. అదేవిధంగా గతంలో కేంద్ర ప్రభుత్వం అందజేసిన బోట్లను రిపేర్లు చేయించేందుకు ఇప్పటికే ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు అందచేశామన్నారు. అదేవిధంగా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను రాబోయే కొద్ది రోజుల్లో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మౌలిక వసతుల నిర్వహణ గురించి గ్రామస్తులు, స్థానికులతో మాట్లాడతామన్నారు. పరిశ్రమలు ఏర్పాటు కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాబోయే 30 సంవత్సరాల అవసరాల గురించి ఆలోచించి నిర్ణయం తీసుకుంటామన్నారు. మత్స్యకారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అలాగే పులికాట్ సరస్సు పూడికతీత పనులు కోసం శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ముఖ్యమంత్రికి అందజేసిన ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌పి సౌజన్య, మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ శాంతి, ఇతరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజ్జీవన్ రావు 118వ జయంతి ఉత్సవాలు

**- బాబు జగజీవన్ రామ్ భవనం ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి**

**- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త** నెల్లూరులో బాబు జగజీవన్ రామ్ భవన్ ఏర్పాటుకు సంబంధిత రెవెన్యూ శాఖ ఇంజనీర్లతో కలిసి స్థల సేకరణ, అంచనా వ్యయంతో ప్రణాళికలు సిద్ధం చేయాల్సిందిగా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని శోభారాణికి ఆదేశాలు జారీ చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ఆదివారం స్థానిక కస్తూరిబా కళాక్షేత్రంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రావు 118వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళీలు అర్పించిన అనంతరం పిల్లలు చేత జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేయించారు.

**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ**



బాబు జగజ్జీవన్ రామ్ మహానేత, దేశ సేవకుడని, అంకితభవన్తో పనిచేశారని ఆయన ఆశయాలకు అనుగుణంగా నేటి యువత ఆచరణీయంగా తీసుకోవాలన్నారు. ఉప ప్రధానిగా ప్రతిభ కనపరిచి అమూల్య సేవలు అందించారని అంతేకాకుండా మంత్రిగా కూడా సేవలు అందించారన్నారు. సత్యాగ్రహ ఉద్యమంలో గాంధీతో కలిసి పోరాడరని లాటికి దెబ్బలు తిన్నారని అన్నారు. పండిట్ జవహర్లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ మొరార్జీ దేశాయ్ ,వారి హయాంలో కీలక పదవులు పోషించారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా నేటి యువత ముందుకు సాగాలని అభిలాషించారు. విద్యార్థిని విద్యార్థులు ఆరో తరగతి నుండి 12వ తరగతి లోపల లక్ష్యాన్ని నిర్దేశించుకుని తదనగుణంగా కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన తెలిపారు. చదువుతోనే ఉన్నత స్థితి వస్తుందని పేర్కొన్నారు. విద్యార్థిని విద్యార్థులకు లక్ష్యం ముఖ్యమన్నారు. తాను ఐదు సంవత్సరాలు విదేశాలలో ఉద్యోగం చేస్తూ దేశ సేవ చేయాలని దృక్పథంతో సివిల్స్ పరీక్షలకు సన్నద్ధం అయ్యానని ఆయన తెలిపారు. కేవలం సాంకేతికతను ఉపయోగించుకొని యూట్యూబ్ ద్వారానే శిక్షణను పొందానని నేటి విద్యార్థిని విద్యార్థులు యూట్యూబ్ ద్వారా విజ్ఞాన్నే పెంచుకోవాలి తప్ప దానిని నిరుపయోగంగా ఉపయోగించకూడదన్నారు. ఆన్లైన్ ద్వారా ఈరోజు అన్ని రకాల మెటీరియల్ అందుబాటులో ఉన్నాయన్నారు. ఒకప్పటి పరిస్థితి ఈరోజు లేదన్నారు. జిల్లాలోని హాస్టల్లో అభివృద్ధికి ఒక ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకునే విధంగా ఎస్ఓపి ఏర్పాటు చేయడం జరిగిందని, తద్వారా ప్రతి హాస్టలను అన్ని వసతులతో ఫైవ్ స్టార్ హాస్టల్స్ లాగా ఏర్పాటు చేయడమే తన లక్ష్యమన్నారు. నెల్లూరు జిల్లా పరిశ్రమల హబ్ గా ఏర్పాటు చేసే విధంగా నెలకు ఒక పరిశ్రమను తీసుకొచ్చే విధంగా రానున్న రెండు సంవత్సరాలకు ప్రణాళికలు ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా జిల్లాలో డిగ్రీ అర్హత పొందిన వారందరికీ జిల్లాలోని ఉపాధి అవకాశం కలుగుతుందన్నారు. రానున్న రెండు సంవత్సరాలలో వీలైనన్ని పరిశ్రమలు జిల్లాకు తేవడమే తన ముందున్న తక్షణ కర్తవ్యం అన్నారు. అందరి భాగస్వామ్యంతో హాస్టల్స్ పై సర్వే నిర్వహించి అవసరమైన పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఉదయగిరి, దుత్తలూరు ప్రాంతంలో రెండు మెగా పరిశ్రమలు రానున్నాయని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా ప్రైవేటు ఉద్యోగాల సైతం ఎక్కువగా ఏర్పడనున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, వివిధ సంఘాల నాయకులు కలివేల ఎలీషా కుమార్, కుడుముల సుబ్బారావు, మన్నేపల్లి దాసు, ఆరుమళ్ళ మురళి, దేగ రాఘవేంద్రరావు, కే.సి. పెంచలయ్య, ఈపూరు వెంకటేశ్వరరావు, తాడిపర్తి పెంచలయ్య, పందిరి సుబ్బయ్య, గొల్లపల్లి శ్రీనివాసులు బాల చెన్నయ్య తదితరులు బాబు జగజీవన్ రామ్ ఆశయాలను జీవిత చరిత్రను అర్థమయ్యేలా వివరించారు.

## మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వం

**- జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు**

**- సాగర్ డిఫెన్స్ కంపెనీ వల్ల మత్స్యకారులకే ప్రయోజనం**

**- సీఎం చంద్రబాబు పాలనలో మత్స్యకారులకు అన్యాయం జరగదు**

**- ఇటీవల హై స్పీడ్ బోట్ల ద్వారా తీర గస్తీని మరింత పెంచారు**

**- ఇప్పటికే 2 బోట్లు అందించారు, మరో 4 బోట్ల కేటాయింపునకు చర్యలు**

**- తమిళనాడు నుంచి వచ్చే హై స్పీడ్ బోట్ల నుంచి రక్షణ కల్పించారు**

**- బోట్ల కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం 65 శాతం రాయితీ**

**- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ స్పష్టీకరణ**



**కోవూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** మత్స్యకారుల ప్రయోజనాలు కాపాడటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. తమిళనాడు వచ్చే బోట్ల నుంచి స్థానిక మత్స్య సంపదను రక్షించేందుకు సీఎం చంద్రబాబు ఇప్పటికే తీర ప్రాంతంలో గస్తీని పెంచారని వారు వెల్లడించారు. వైసీపీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను వారు ఖండించారు. ఈ మేరకు ఆదివారం ఉదయం మైదరాబాద్‌లో వారు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు.

**ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ**

మత్స్యకారుల వేటకు ఇబ్బందులు లేకుండా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ఎంతో ఉపయోగపడుతుందని, ఇక్కడ సాగర్ డిఫెన్స్ కంపెనీ ఏర్పాటును కూడా వైసీపీ నాయకులు రాజకీయం చేస్తున్నారన్నారు. అనవసరమైన అపోహలు సృష్టిస్తూ మత్స్యకారులను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌లో సముద్రం వైపు 150 మీటర్లు వెడల్పుతో భూమి కంపెనీ వారికి ఇచ్చారని, దానికి కూడా వైసీపీ నేతలు అపోహలు సృష్టించారన్నారు. మత్స్యకారులకు ఎక్కడా నష్టం జరగదన్నారు. సాగర్ డిఫెన్స్ కంపెనీ పరికరాలు డ్రోన్ల ద్వారా ఇంకా మత్స్యకారులకే అధిక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. మత్స్యకారులకు ఎక్కడ వేట బాగా దొరుకుతుందన్న సమాచారం కూడా అందుతుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా హై స్పీడ్ బోట్ల కొనుగోలుకు మహిళలకు దాదాపు 65 శాతం రాయితీ ఉంటుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో మత్స్యకారులకు ఎక్కడా ఇబ్బందులు ఉండవని వివరించారు. ఇప్పటికే రెండు హై స్పీడ్ బోట్లు ఇచ్చారని, మరో 4 బోట్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. వైసీపీ నాయకులు ఎప్పుడూ మత్స్యకారులకు అండగా ఉంది లేదని అన్నారు.

**ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ**

తెలుగుదేశం ఆవిర్భావం నుంచి స్వర్గీయ ఎన్టీ రామారావు, నేటి ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు రాష్ట్ర మత్స్యకారుల ప్రయోజనాలకే పెద్దపీట వేశారన్నారు. తమిళనాడు బోట్ల విషయమై తలెత్తిన వివాదంపై ఆమె మాట్లాడుతూ గతంలో కృష్ణాపురం వద్ద నిలిపిన బోట్లను గత నెలలో తీసుకెళ్లిన ఉదంతం చర్చనీయాంశమైందని, సంబంధిత శాఖ సిబ్బందికి కూడా ఈ విషయం తెలీదన్నారు. గత కొన్నేళ్లుగా స్థానిక మత్స్యకారులు తమిళనాడు, పాండిచ్చేరి నుంచి వచ్చే పెద్ద బోట్లతో తీవ్ర ఇబ్బందులు పడేవారని, దీనికి ఫుల్‌స్టాప్ పడాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులతో మాట్లాడి.. గస్తీని పెంచేందుకు రెండు హై స్పీడ్ బోట్లను అందుబాటులోకి తెచ్చారన్నారు. ఇటీవల ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పర్యటించిన సీఎం ఈ మేరకు మత్స్యకారులకు అండగా ఉంటామని హామీ కూడా ఇచ్చారన్నారు. తిరుపతికి ఒకటి, నెల్లూరుకు రెండు, బాపట్లకు ఒక బోటు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే త్వరలో జరగబోయే 162 గ్రామాల సమావేశానికి కూడా ప్రభుత్వం అన్ని అనుమతులు ఇచ్చిందని, వారికి అవసరమైన మద్దతు కూడా ఉంటుందని స్పష్టం చేశారు.

❖ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్‌లో బిల్లుకు ఆమోదం లభించడం చరిత్రలో నిలిచిపోయే రోజని ఎమ్మెల్యే ప్రశాంతమ్మ అన్నారు. ఇందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి ఆంధ్రుల కలను సాకారం చేసిన సీఎం చంద్రబాబు కి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌కి ఆమె ధన్యవాదాలు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసిందని విమర్శించారు. ఇప్పుడు మావిగాన్ పేరుతో డ్రామాలు ఆడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎప్పుడూ మత్స్యకారులకు మంచే జరుగుతుందని వెల్లడించారు.

# జిల్లాలో సూర్య ఘర్ ఉత్సవ్ ఘనంగా ప్రారంభం




**- జిల్లాలో 32,534 మంది ఎస్సి,ఎస్టి వినియోదారులకు ఉచిత సోలార్ పథకం అమలు**

**- ఈ పథకానికి 390 కోట్ల 40 లక్షలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం**

**- పెనుబల్లి గ్రామంలో దళితవాడలో ప్రత్యేక అవగాహన**

**- ఆర్‌డిఎస్ఎస్ పనులు వేగవంతం**

**- గ్రామాలకు త్రీపేస్ విద్యుత్ వరం**



**బుచ్చి ఏప్రిల్ 5 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ దక్షణ ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థద చైర్మన్ మరియు మేనేజింగ్ డైరక్టర్ శివశంర్‌లోతేటి,ఐఏఎస్ వారి ఆదేశాల మేరకు ఏప్రిల్ 5 నుండి ఏప్రిల్ 14 వరకు జిల్లాలో నిర్వహిస్తున్న "సూర్యఘర్ ఉత్సవ్" కార్యక్రమం కోవూరు డివిజన్ దామరమడుగు సెక్షన్ పరిధిలోని పెనుబల్లి గ్రామంలో ఘనంగా ప్రారంభంమైంది. అని జిల్లా సూపరెంటెంట్ కె.రాఘవేంద్ర తెలిపారు.ఈ సందర్భంగా దళితవాడలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం ఎస్సి,ఎస్టి వినియోదారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎస్సి,ఎస్టి గృహ వినియోగదారులకు ప్రభుత్వం ఉచితంగా 2 కిలో వాట్ల సోలార్ ని స్ట వ్ ్స ఏర్పాటు చేస్తుందని తెలిపారు. నెల్లూరు జిల్లాలో సుమారు 32,534 మంది వినియోగదారులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని ఒక్క సోలార్ వ్యవస్థ ఖర్చు 1,20,000 వరకు వస్తుందని ఈ మొత్తాన్ని పూర్తిగా ప్రభుత్వం భరిస్తుందని స్పష్టం చేశారు. వినియోగదారులు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయాల్సిన అవసరం లేదన్నారు. జిల్లా మొత్తం మీద ఈ పథకానికి సుమారు 390 కోట్ల 40 లక్షలు వ్యయం చేయనున్నట్లు తెలిపారు. కోవూరు డివిజన్‌లో 8469 మందికి 101 కోట్లు 63 లక్షలు,కావలి డివిజన్‌లో5886 మందికి 70 కోట్లా 60 లక్షలు,నెల్లూరు రూరల్ డివిజన్‌లో 10,471 మందికి 125 కోట్లా 65 లక్షలు, ఆత్మకూరు డివిజన్ లో 5577 మందికి 66 కోట్ల 92 లక్షలు, నెల్లూరు టౌన్ డివిజన్‌లో 2131 మందికి 25 కోట్లా 57 లక్షలు వినియోగదారులకు ఈ పథకం అమలు జరుగుతుందని అన్నారు. పెనుబల్లి గ్రామంలో ఇప్పటికే 30 మంది వినియోగదారులకు ఏర్పాటు చేసిన సోలార్ సిస్టమ్స్‌ను స్వయంగా పరిశీలించి మీటర్లు,సోలార్ పలకలు, లైట్నింగ్ అరెస్టర్లు తదితర పరికరాల నాణ్యతను తనీఖి చేశారు. వినియోగదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకొని ఈ పథకం ప్రయోజనాలను వివరించారు. జిల్లాలో ఆర్‌డిఎస్ఎస్ పథకం అనులు రెండవ దశలో వేగంగా కొనసాగుతున్నాయని, ప్రతి గ్రామానికి త్రీపేస్ విద్యుత్ అందించడం వల్ల గ్రామీణాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఇది విద్యుత్ రంగంలో ఒక ముఖ్యమైన మార్పుగా అభివర్ణంచారు. స్మార్ట్ మీటర్లు పై ఉన్న అపోహలను నమ్మవద్దని సూచిస్తు ఇవి ఖచ్చితమైన బిల్లింగ్ అందిస్తాయని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, వీధి దీపాలకు ఇప్పటికే స్మార్ట్ మీటర్లు అమర్చినట్లు తెలిపారు.వీధి దీపాలు ఆటోమెటిక్‌గా ఆన్ ఆప్ అవుతాయని వివరించారు. ఈకార్యక్రమంలో సూర్‌ఘర్ నోడల్ ఆఫీసర్ శేషాద్రి, బాల చంద్ర, కోవూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ చౌదరి, డిప్యూటి ఇంజనీర్లు సతీష్, మధుసూదన్‌రెడ్డి, సురేంద్రబాబు, వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, దొరసానమ్మ, శ్రీకాంత్, వసంతరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జై అమరావతి" నినాదాలతో వడ్డీపాలెంలో ఉత్సాహం



**కొడవలూరు,ఏప్రిల్ 5ప్రభాతవార్త:** మండలంలోని పాత వంగల్లు పంచాయతీ పరిధిలోని వడ్డీపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత లభించిన సందర్భంగా గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా గ్రామస్తులు, స్థానిక నాయకులు కలిసి "జై అమరావతి" నినాదాలతో గ్రామ వీధుల్లో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. అదేవిధంగా మహిళలు, యువత గ్రామంలో ఇంటింటా రంగవల్లులు వేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతి అభివృద్ధి దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి నరేంద్ర, వల్లేపు కుమారి, గుంజి రఘురామయ్య, మల్లి వెంకటేశ్వర్లు తదితర స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జగజ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలు



**కోవూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో మాజీ ఉప ప్రధాని జగజ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ సురేంద్రరెడ్డి మాట్లాడుతూ ఇటువంటి మహనీయులను నేటి యువత ఆదర్శకంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. రంగారెడ్డి, రేషన్ డీలర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు జీవీ కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## వైభవంగా హనుమాన్ శోభా యాత్ర




**కోవూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో హనుమాన్ శోభా యాత్రకు సంబంధించి బీజేపీ కరసేవకులు , ఇతర అభిమానులు పెద్ద ఎత్తున జై హనుమాన్ అంటూ ఆలయంలో ఆదివారం పూజా కార్యక్రమాలను నిర్వహించుకుని అక్కడి నుంచి నెల్లూరుకు భారీ మోటార్ సైకిళ్లలో జై హనుమాన్ అంటూ నినాదాలు చేస్తూ కాషాయ జెండాలు పట్టి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. కోవూరు పురవీధుల్లో ఈ ర్యాలీ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది.

### ఉదయగిరి ఎంపీడీవో కార్యాలయంలో బాబుజగ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలు



**ఉదయగిరి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి ఎంపీడీవో కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ దళిత నాయకుడిగా భారత ఉప ప్రధానిగా ఆయన పలువురికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాల అధ్యక్షులతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

**కోట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** నీటి సంరక్షణ : జలవనరుల పరిరక్షణ అంశాలే అజెండాగా 100 రోజుల కార్యాచరణను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఆమేరకు ఆదివారం ఆయన సాగునీటి సంఘాల అధ్యక్షులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటి సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. నీటి పారుదల,అటవీ, పంచాతీరాజ్ వ్యవసాయ,పశు సంవర్ధక శాఖల సమన్వయంతో నీటి భద్రత ..సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమం చేపట్టాలని సీఎం ఆదేశించారని నెల్లూరు పల్లి కొత్తపాళెం సాగునీటి సంఘం అధ్యక్షులు నెల్లూరు మోహన్ రెడ్డి చెప్పారు.వేసకి ముందు 6మీటర్లు,వర్షాకాలం తర్వాత 3మీటర్ల లోతులో భూగర్భజలాలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారని ఆయన చెప్పారు.ఫీడర్ చానెళ్ల క్లియర్, చేయడం సహా.. పూడికతీత పనులు చేపట్టాలని కోరారు. గుర్రపు డెక్క తొలగించాలని, చెరువులు, కాల్వలను క్లీయర్ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారని పేర్కొన్నారు. ప్రజా చైతన్యం,ప్రజల భాగస్వామ్యంతో 100 రోజుల ఉద్యమాన్ని సమర్థంగా ముందుకు తీసుకెళ్లాని సీఎం దిశానిర్దేశం చేశారు.ఈ టెలికాన్ఫరెన్స్ లో కోట మండల సాగునీటి సంఘాల అధ్యక్షులతో సీఎం మాట్లాడారు.

## మాజీ ఉప ప్రధానికి ఘన నివాళులు



**కోవూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలు కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ పర్యవేక్షకులు ఉషారాణి, డిప్యూటీ ఎంపీడీవో, సురేష్‌లు ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సబాండెంట్‌లు , తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఈస్టర్ ప్రార్థనా వేడుక



**కోవూరు ఏప్రిల్ 5ప్రభాతవార్త :** కోవూరులోని లక్ష్మీ నగర్‌లో ఉన్న పరిసపోగు వందనం మెమోరి యల్ సెంట్రల్ బాప్టిస్ట్ చర్చిలో ఆదివారం ఈస్టర్ ప్రార్థనా వేడుకలను ఘ ంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా చర్చి ఫాదర్ రెవరెండ్ వీఆర్ దినకర్‌ఈస్టర్ ేకు సంబంధించిన పూర్తి వివరాలను సంఘస్తులకు తెలియజేశారు, కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు

## మారకపోతే మీ బతుకులు ఇంతే..



**కోవూరు, ఏప్రిల్ 5పభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీలుగా, కేడీలుగా అనుమానితులుగా రికార్డుకెక్కిన వారు ఇకనైనా తమ తీరు మార్చుకుని సమాజంలో కలిసి పోవా లని కోవూరు ఎస్సై ముత్యాలరావు అన్నారు. కోవూరులోని సర్కిల్ కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రౌడీమేళా కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారితేనే మీ బతుకులు బాగుపడతాయని, లేనిపక్షంలో మీ బతుకు ఇంతేనని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై సత్యనారాయణ, తదిత ులు ఉన్నారు.

## బాబు జగజ్జీవన్‌రామ్ ఆశయసాధనే లక్ష్యంగా పనిచేద్దాం



**కావలి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్‌రామ్ ఆశయ సాధనే లక్ష్యంగా పనిచేద్దామని పట్టణ బిజెపి నాయకులు తెలిపారు. జగ్జీవన్‌రావ్ జయంతి వేడుకలను పట్టణంలోని భారతీయ జనతాపార్టీ శాఖ ఒకటో పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్ అధ్యక్షతన ఆదివారం ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ బాబుజీ సాధించిన అద్భుతమైన విజయాలను కొనియాడారు. దేశంలో అణగారిన వర్గాల రాజ్యాంగ హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాడారన్నారు. వ్యవసాయశాఖ మంత్రిగా ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలే హరిత విప్లవం విజయవంతం అయ్యిందన్నారు. ఈయన కేవలం ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని భారతజాతి గర్వించదగ్గ గొప్ప వ్యక్తిగా అభివర్ణించారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా అంత్యోదయ మార్గంలో పేద ప్రజల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎస్‌టి మండల సభ్యులు అమరావెంకటసుబ్బారావు, ఎస్‌సి మోచరాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పరుస వెంకటేశ్వర్లు, లీగల్‌సెల్ జిల్లా కోకన్వీనర్ పాతపాటి వెంకట రమణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిశెట్టి నరేంద్ర, బిజెవైఎం జిల్లా కార్యవర్గసభ్యులు పల్లపోతుల సాయిక్రిష్ణ ఎస్‌సి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు కుందుర్తి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్‌కు భారతరత్న ఇవ్వాలి



**కావలి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** మంత్రపదవి చేపట్టి ఆ పదవికే వన్నె తెచ్చిన మహనీయులు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని అలాంటి వ్యక్తికి భారతరత్న పురస్కారాన్ని అందజేసి గౌరవించాలని ఎమ్మార్పీఎస్ ఎంఈఎఫ్, ఎంఎస్‌పి నాయకులు తెలిపారు. మందక్రిష్ణ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం జగ్జీవన్‌రామ్ 118వ జయంతి సందర్భంగా కావలి మెయిన్‌రోడ్డులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నిశాళులర్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్,ఎంఎస్ నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ పేద బడుగు బలహీన వర్గాల అభ్యునతికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చేవూరు కిరణ్‌కుమార్‌మాదిగ, ఎంఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అక్కిలిగుంట ఏసు మాదిగ, కత్తి శివయ్యమాదిగ, మావులూరి సాల్మన్‌మాదిగ, ఎంఈఎఫ్ జాతీయ నాయకులు మంద వెంకటేశ్వర్లు మాదిగ, కొపర్తి కొండయ్య మాదిగ, చంద్రశేఖర్ మాదిగ, అత్తిలిగుంట రాఘవులు మాదిగ, చేవూరు శ్రీదేవి మాదిగ, గ్యారజానకి తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నిలిపిన బాబు జగ్జీవన్‌రామ్



**కావలి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** అణగారిన వర్గాల కోసం ఆహర్నిశలు కృషి చేసిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగిజవన్‌రామ్ అని వైసిని నేతలు కొనియాడారు. నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు వారి నివాసం వద్ద వైసిపి కార్యాలయంలో ఆదివారం జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాలులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోదులుగా పేరుగాంచిన బాజు జగ్జీవన్‌రామ్ జీవిత విశేషాలపై కొనియాడారు. ఆయనచేసిన త్యాగాలను సమాజంల ఉన్న అట్టడుగు వర్గాల కోసం చేసిన పోరాటాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఎస్‌సిసెల్ అధ్యక్షులు పందిటి కామరాజు, జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు కనుమర్లపూడి నారాయణ, వైసిపి నాయకులు కుందుర్తి శ్రీనివాసులు, అక్కిలిగుంట మాల్యాద్రి పరుసు మాల్యాద్రి, ఆత్మకూరి రాజేష్, కనపర్తి రాజశేఖర్, షేక్ పార్టు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిటిడి ఛైర్మెన్ బిఆర్.నాయుడుని పదవినుంచి తొలగించాలి



**కావలి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** టిడిడి ఆలయ ఛైర్మెన్ బిఆర్.నాయుడుని వెంటనే పదవి నుంచి తొలగించాలని కావలి వైసిపి నాయకులు తెలిపారు. కావలి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం ముసునూరు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంల పట్టణ వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు తిరుమల, తిరుపతి దేవస్థానం బోర్డు ఛైర్మెన్‌గా ఉన్న బిఆర్ నాయుడు చేసిన అసాంఘీక కార్యకలాపాలు సమాజానికి తలవంపు అని సమాజంలో శాంతి నెలకోనాలని ప్రత్యేకపూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు కనుమర్లపూడి వెంకటనారాయణ, జిల్లా ఎస్‌సిసెల్ జిల్లా అధ్యక్షులు పందిటి కామరాజులు మాట్లాడారు. పవిత్రపుణ్యక్షేత్రంలో ఇలాంటి ఛైర్మెన్ ఉండరాదని వెంటనే ఆయన పదవినుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఉన్నతమైన పదవుల్లో కొనసాగివారు ఇలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని వెంటనే పదవుల్లో నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఆలయాల పవిత్రతను కాపాడాల్సిన బాద్యత ప్రభుత్వాన్ని నడిపే పెద్దల మీద ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు కలికి శ్రీనివాసులురెడ్డి, కనపర్తి రాజశేఖర్, ఆత్మకూరి రాజేష్, షేక్ పార్థు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ఐదుగురు అరెస్టు



**కావలి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** బుడంగుంట అంబేద్కర్ నగర్‌లో పేకాట ఆడుతున్న ఐదురిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. రూరల్ పోలీసుల కథనం మేరకు బుడంగుంట అంబేద్కర్ నగర్‌లో పేకాట ఆడుతున్నట్లు ఇన్స్ పెక్టర్ రాజేశ్వరరావుకు సమాచారం రావడం జరిగిందనానరు. దీంతో ఎస్‌ఐ తిరుమలరెడ్డి పోలీస్ సిబ్బందితో కలసి పేకాట ఆడుతున్న స్థావరాలపై దాడిచేసి 5మందిని అరెస్టుచేసి వారి నుంచి రూ.8,150లు స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు. అనంతరం వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎక్కడైనా పేకాట, కోడిపందాలు ఆడుతున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలని రూరల్ ఇన్స్‌పెక్టర్ రాజేవ్వర్‌రావు తెలిపారు.

## బడుగుల ఆశాజ్యోతి "జగ్జీవన్ రామ్"



**బుచ్చి ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** అట్టడుగు, అణగారిన,బడుగు బలహీన వర్గాల సంక్షేమ కోసం సర్వస్వం త్యాగం చేసిన మొట్టమొదటి కార్మిక శాఖా మంత్రి బాబు జగజ్జీవన్ రామ్ పేద ప్రజల హృదయాలలో చెరగని స్థానం సంపాదించారని సామాజిక సమరసత వేదిక జిల్లా అద్యక్షులు నేలనూతల శ్రీదర్ అన్నారు. ఆదివారు పెద్దూరు గోపాలకృష్ణయ్య పాఠశాలలో సామాజిక సమరసతా వేదిక ఆద్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ 118 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కార్మికుల సంక్షేమం ,సంస్కరణలు,వ్యవసాయ రంగంలో సంక్షోభం, రక్షణరంగంలో ఎదుర్కున్న ఎన్నో సవాళ్ళను పరిష్కరించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వంలో అష్టశాఖలు నిర్వహించిన మంత్రిగా పరిపాలన దక్షుడుగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. నిరాడంబర వ్యక్తిత్వం,విశాల దృక్పథం, చురుకైన ఆలోచనలతో భారతదేశాన్ని మహోన్నత శక్తిగా మలిచారన్నారు. ఈకార్యక్రమంలో గౌరవాద్యక్షులు రమణయ్య,అద్యక్షులు నరసింహమూర్తి,కార్యదర్శిగండి కోట సుదీర్‌కుమార్, పారిశుద్ద్య కార్మికులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం




**గూడూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలోని షాదీ మంజిల్ వద్ద ఉన్న ఆంధ్ర మహిళా మండలి భవనం వద్ద చలివేంద్రాన్ని డాక్టర్ రోహిణి ప్రారంభించి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రోహిణి మాట్లాడుతూ ఏప్రిల్ నెలలోనే ఎండలు ఎక్కువగా ఉన్నాయని వృద్ధులు చిన్న పిల్లలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మధ్యా హ్నాం సమయంలో అత్యవసరమైతే తప్ప బయటకి ఎవరూ రావద్దని మహిళా మండలి ఇన్నర్ విల్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఎండలు తగ్గే వరకు కొనసాగుతుందని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాధురి, లక్ష్మి, జీవని, సుప్రజ, తదితరులు పాల్గొన్నారు.

## వందే భారత్ ఎక్స్ప్రెస్ ఢీకొని వృద్ధురాలు మృతి



**బిట్రగుంట ఏప్రిల్ 5 ప్రభాతవార్త** కావలి ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో కావలి రైల్వే స్టేషన్ కు ఉత్తరపు చివరన పలుకూరి చిన్నమ్మ భర్త వీర రాఘవులు రెడ్డి వయస్సు (75) సంవత్సరములు అను మహిళ, తన భర్త కలసి విజయవాడ నుండి చెన్నై వైపు వెళ్ళు పినాకిని ఎక్స్ప్రెస్ నుండి దిగి తూర్పు వైపు నుండి పడమర వైపు గల వైకుంటపురం వెళ్ళుట కొరకు దిగువ లైన్ ట్రాక్ దాటు క్రమంలో ఆదివారం చెన్నై నుండి విజయవాడ వైపు వెళ్ళు వందే భారత్ ఎక్స్ప్రెస్ గుద్దుటవలన కలిగిన గాయములకు మృతురాలు అక్కడికక్కడే మరణించడం జరిగిందని ఈ కేసును నమోదు చేసుకొని కావలి జిఆర్పి ఎస్ ఐ కే.వెంకట్రావు దర్యాప్తు చేస్తున్నారు.

## ఓటమి ఎరుగని నేత బాబు జగజ్జీవన్ రామ్

**- గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్**



**గూడూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** ఓటమి ఎరుగని నేత బాబు జగజ్జీవన్ రామ్ అని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద బాబు జగజ్జీవన్ రామ్ వేడుకలును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొప్ప సంఘ సంస్కర్త బాబు జగజ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఓటమి ఎరుగని నాయకుడు అని కొనియాడారు. యువత ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. అనంతరం మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జివిఎల్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి దర్బార్ ఆలయంలో రక్తదాన శిబిరం



**నెల్లూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త-విద్య :** నగరంలోని స్తానిక బాలాజీనగర్ పద్మావతి నగర్‌లో నీ శ్రీసాయి దర్బార్ అద్దాల మందిరములో ఆదివారం శ్రీసాయిదర్బార్ యువ సేవా దళ్ సభ్యుడు కనుమూరు సాయినాథ్ రెడ్డి గారి జ్ఞాపకార్థం రక్తదాన శిబిరాన్ని నిర్వహి ంచారు. ఈ శిబిరంలో సాయిబాబా భక్తులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు.నోవా రక్తనిధి బృందం ఈ శిబిరానికి సహకారాన్ని అందించి 77 యూనిట్ల రక్తాన్ని సేకరించారు.రక్తదానం చేసిన దాతలకు శ్రీసాయినాధుని దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మందిర ఛైర్మన్ మధుసాయి గారు సాయిబాబాకు ప్రార్థన చేశారు. ఈ శిబిరంలో శ్రీసాయిదర్బార్ గౌరవ సలహాదారులు పాబోలు రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు .

### పెనుబల్లి దళితవాడలో డాక్టర్‌బాబు జగ్జీవన్‌రామ్ 118 వ జయంతి వేడుకలు



**బుచ్చి ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామరమడుగు సెక్షన్ పెనుబల్లిలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 118 వ జయంతిని పురస్కరించుకోని జిల్లా సూపరె ంటెంట్ ఇంజీనర్ కె.రాఘవేంద్ర వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతు 1908 ఏఫ్రిల్ 5 వ తేదిన బీహార్ చాంద్వా గ్రామంలో జన్మించారని ఆయన బాల్యంలో సహచర విద్యార్థులు వారిపై వివక్ష చూపించారని దానికి వ్యతిరేఖంగా వారు పోరాడారని తెలిపారు. ఆనాడు ఆయన పడిన కష్టాలు బాధలు వర్ణాతీతమని స్వశక్తిపై చదువుకోని కోల్‌కత్తా విశ్వ విద్యాలయం నుండి డిగ్రీ పట్టా సంపాదించారని అనేక సామాజిక పోరాటాలలో ప్రధాన పాత్ర పోషించారని తెలియజేశారు.స్వాతంత్రం అనంతరం 50 ఏళ్ళపాటు పార్లమెంట్ సభ్యునిగా 33 సంవత్సరాల పాటు మంత్రిగా అనేక శాఖలను నిర్వహించిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవానికి నేతృత్వం వహించారని తెలియజేశారు. ఆయన రక్షణ మంత్రిగా ఉన్నప్పుడు పాకిస్తాన్‌పై యుద్ధంలో మన దేశం ఘన విజయం సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సూర్యఘర్ నోడల్ ఆపీసర్ శేషాద్రిబాలచంద్ర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కోవూరు రమేష్ చౌదరి, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సతీష్, మదుసూదన్‌రెడ్డి, సురేంద్రబాబు వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ఇంజనీర్స్ దొరసానమ్మ, వసంతరావు, శ్రీకాంత్, ఇతర ఉద్యోగస్తులు పాల్గోన్నారు.

## గ్రంధాలయంలో ఘనంగా బాబుజగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



**వింజమూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** స్వాతంత్ర సమరయోధుడు భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలను వింజమూరులోని శాఖా గ్రంధాలయంలో గ్రంధాలయ అధికారి జ్యోతి కొండయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల బీజేపీ పార్టీ ఉపాధ్యక్షుడు దాసరి ప్రసాద్, అన్నమరెడ్డి మాల్యాద్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ దేశ స్వాతంత్రం కోసం పోరాట యోధుడుగా ఇండో పాక్ యుద్ధంలో స్వయంగా పాల్గొనడమే కాక కార్మిక శాఖ, రక్షణ శాఖ, రైల్వే శాఖ మొదలగు ఎన్నో మంత్రిత్వ శాఖలలో మంత్రిగా ఉత్తమ సేవలందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు యన్నిపల్లి పెంచలరావు, ఉపాధ్యాయులు చీమల మాల్యాద్రి, ఎస్.వాసు తదితరులు పాల్గొన్నారు.

## సంగం బీరాపేరు వంతెనపై రోడ్డు ప్రమాదం




**సంగం ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సంగం సమీపంలోని బీరాపేరు వంతెనపై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అతి వేగంగా దూసుకొచ్చిన సిమెంట్ ట్యాంకర్ ప్రమాదానికి కారణం అని తెలుస్తోంది. ఆర్టీసి బస్సు, ట్రాక్టర్‌ను ఢీకోట్టిన సిమెంట్ ట్యాంకర్ అకస్మాత్తుగా ఆగిన ఆర్టీసి బస్సు, బస్సుకిందకు వెళ్లిన బైకు, బైక్‌పై ఉన్న వ్యక్తికి స్వల్పగాయాలు అయ్యాయి.డ్రైవర్ అప్రమత్తతో తప్పిన భారీ ప్రమాదం, బస్సులోని ప్రయాణికులు సురక్షితం. జాతీయ రహదారిపూ భారిగా వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందిన వెంటనే ఎస్ఐ రాజేష్ సంఘటనాకి స్థలానికి చేరుకొని ట్రాపిక్ క్లియర్ చేసి పరిస్థితి అదుపులోకి తీసుకున్నారు.

## జీవితంపై విరక్తితో వివాహిత ఆత్మహత్య



**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** కుటుంబ కలహాల కారణంగా భర్తను విడిచి జీవిస్తున్న మహిళ జీవితంపై విరక్తితో ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకి వెళితే... విడవలూరు మండలం, పార్లపల్లి గ్రామం ఎస్టీ కాలనీకి చెందిన జుత్తిక శ్రీన కుమారి (41) భర్తతో విబేధాల కారణంగా గత కొంత కాలంగా నెల్లూరు పట్టణంలో భగత్‌సింగ్ కాలనీ, టిడ్కో క్వార్టర్స్లో నివాసం ఉంటోంది. జీవితంపై విసుగుచెంది తన నివాసంలో ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని ఆదివారం ఆత్మహత్య చేసుకుంది. సంఘటన స్థలంలోనే ఆమె మృతి చెందింది. ఈ విషయమై సమాచారం అందిన వెంటనే నవాబుపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఆటో కార్మిక సంఘం సమావేశం



**బిట్రగుంట ఏప్రిల్ 5 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంట పాత బిట్రగుంట ఆటో యూనియన్ జనరల్ బాడీ సమావేశం బోగోలు సిఐటియు ఆఫీసు నందు సిఐటియు కన్వీనర్ ఎస్ కే బాదుల్లా అధ్యక్షతన ఆదివారం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మారుబోయిన రాజ పాల్గొని మాట్లాడుతూ కొండ బిట్రగుంట పాత బిట్రగుంట ప్రాంతంలో ఆటో కార్మికులు నూతనంగా సిఐటియు అనుబంధ యూనియన్ లో సుమారు 40 మంది కార్మికులకు చేరడం జరిగింది. ఈ కార్మికులు నిత్యం సిఐటియు అనుబంధ నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం తో ఎల్లవేళలా జిల్లా తెలుపుల్లో భాగస్వాములై నిత్యం యూనిఫామ్ ధరించి ఆటో పేపర్స్ ఫోర్స్లో ఉంచుకొని ప్యాసింజర్ పట్ల మర్యాదగా మెలుగుతూ పోలీసు వారు ఆపినప్పుడు వారికి గౌరవంగా సమాధానం ఇచ్చే విధంగా యూనియన్ వారికి దిశా నిర్దేశం చేసింది ఈ క్రమంలో నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 24,25, 26 తేదీలలో విఆర్ కాలేజీ గ్రౌండ్ నందు ఆటో కార్మికుల ఆటలు పోటీలు నిర్వహిస్తున్నామని ఈ ఆటలు పోటీలు కొండ బిట్రగుంట పాత బిట్రగుంట కామ్రేడ్స్ కూడా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా నూతన కమిటీ 13 మందితో ఎన్నుకోవడం జరిగింది అధ్యక్ష కార్యదర్శులుగా పంది పట్ల వివేకానంద బాబు మాచిన కోటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ట్రెజరర్ గా బొడ్డు శ్రీనివాసులు ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు నరహరి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు తుమ్మల వెంకయ్య , ఎస్.కె అన్వర్ భాష ఎన్ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన మహోన్నతుడు బాబుజగ్జీవన్‌రామ్



**నెల్లూరు అగ్రికల్చర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** సామాజిక న్యాయం, సమానత్వం, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి బాబుజగ్జీవన్‌రామ్ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సంజయ్ కుమార్ అన్నారు. డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ 118వ జయంతి సందర్భంగానెల్లూరులోని వేదాయపాలెంలోఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వివక్ష, అంటరానితనంపై ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం అన్నారు. వ్యవసాయ రంగంలో సాంకేతికత ద్వారా బాబుజగ్జీవన్‌రామ్ హరిత విప్లవాన్ని తెచ్చారని కొనియాడారు. కేంద్రంలో అనేక పదవులను అలంకరించి దేశాభివృద్ధికి కృషి చేసిన ఆయన సేవలు అందరికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మల్లిఖార్జునరెడ్డి, బద్రి, హుస్సేన్ భాష, వెంకటేశ్వర్లు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం



**నెల్లూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త వైద్యం :** నెల్లూరు విద్యుత్ భవన్‌లో ప్రతి సోమవారం డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం ఉదయం 8.30గంటల నుంచి 9.30గంటల వరకు 0861-232047 నెంటర్‌లో నిర్వహిం చబడుతుందని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం తెలిపారు. అలాగే,ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ ప్రతి సోమవారం తిరుపతి కార్పొరేట్ కార్యాలయంలో డయల్ యువర్ సీఎండీ కార్యక్రమాన్ని ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12.30గంటల వరకు 8977716661 నెంబర్‌లో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. వినియోగదారులు తమ విద్యుత్ సంబంధిత సమస్యలు, సూచనలు నేరుగా తెలియజేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఈ రాఘవేంద్రం కోరారు.

## వింజమూరులో బాబుజగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



**వింజమూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** స్వాతంత్ర సమరయోధుడు భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలను ఎమ్మెర్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వింజమూరు బంగ్లా సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ మాశిలామణి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ దేశ స్వాతంత్రం కోసం పోరాట యోధుడుగా ఇండో పాక్ యుద్దంలో స్వయంగా పాల్గొనడమే కాక కార్మిక శాఖ, రక్షణ శాఖ, రైల్వే శాఖ మొదలగు ఎన్నో మంత్రిత్వ శాఖలలో మంత్రిగా ఉత్తమ సేవలందించి గొప్ప సంస్కరణలు తీసుకొచ్చారని, యాభై ఏళ్ల రాజకీయాల్లో ఉత్తమ పార్లమెంటేరియన్‌గా కీర్తి ప్రతిష్ఠతను పొందారన్నారు. పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వడ్లపల్లి కృష్ణయ్య, మహాజన సోషలిస్టు పార్టీ మహిళా అధ్యక్షురాలు సుజాత, సీనియర్ నాయకులు గంగపట్ట వెంగయ్య, ఏడీపీఎస్ మండల అధ్యక్షులు గుజ్జు చెన్నయ్య, శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పీ, అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## వింజమూరులో ఘనంగా బీజేపీ శిక్షణ మహాభియాన్



**వింజమూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను, కేంద్ర ప్రభుత్వ పథకాలను కార్యకర్తలకు చేరువ చేసే లక్ష్యంతో వింజమూరు మండల కేంద్రంలోని వీఆర్ ఫంక్షన్ ప్లాజాలో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. మండల బీజేపీ అధ్యక్షులు అంబటి ఈశ్వర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ శిక్షణా తరగతులకు నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, బూత్ అధ్యక్షులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా కమిటీల ఆదేశాల మేరకు దేశ వ్యాప్త శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్నినిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తల్లో నూతనోత్తేజం నింపేందుకు ఈ శిక్షణ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణా శిబిరంలో ప్రధానంగా ఏడు అంశాలపై చర్చించారు. కార్యక్రమ నిర్వహణ, బూత్ మేనేజ్‌మెంట్ భారతీయ జనతాపార్టీ చరిత్ర- కార్యపద్ధతి, ఐటీ, సోషల్ మీడియా వినియోగం. అంత్యోదయ సిద్ధాంతం. కేంద్ర ప్రభుత్వ పథకాలు- లబ్దిదారుల వివరాలు. భవిష్యత్తులో పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలు. పార్టీ సైద్ధాంతిక పునాదులు. ఈ అంశాలపై మారబోయిన శ్రీనివాసులు, యల్లాల రఘురామిరెడ్డి, రాయపూటి కిశోర్, రావూరి అశోక్, చేజర్ల శివపార్వతి వ్యాఖ్యాతలుగా పాల్గొనిశిక్షణ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ లెక్కల రాజశేఖర్‌రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మద్దూరు నాగేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు కొండారెడ్డి రామచంద్ర, నాయకులు రాజా రమేష్, పులిచర్ల నారాయణరెడ్డి, విజయ భాస్కర్, ఎం.నాగేశ్వరరావు, దాసరి ప్రసాద్, ఏ.నాగేంద్ర, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీలో ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**నెల్లూరు కల్కెరేట్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆదివారం బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను జెడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జెడ్పీ (ఇన్‌చార్జ్) సీఈవో డి వసుమతి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి



**నెల్లూరు (క్రైమ్), ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** దివంగత దేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) సిహెచ్. సౌజన్య పోలీసు అధికారులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయం, సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడని, అట్టడుగు వర్గాల అభివృద్ధి, కార్మిక హక్కులు, వ్యవసాయ రంగ పురోగతికి విశేష సేవలందించారని తెలిపారు. ఆయన ఆదర్శాలను అనుసరించి సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ చంద్ర మోహన్, అడ్మిన్ ఆర్ఐ హరిబాబు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బాబు జగజ్జీవన్‌రామ్‌కు ఘన నివాళులు



**కోవూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలోఆదివారం బాబు జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ బాబు జగజ్జీవన్‌రామ్ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం తమ జీవితాన్ని త్యాగం చేశారన్నారు. కేంద్రంలో ఆయన అనేక పదవులను సమర్థవంతంగా నిర్వహించి దేశానికి గొప్ప పరిపాలన అందించారన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు,,, గ్రామ రెవెన్యూ అధికారులు, ఉన్నారు.

## వైభవంగా ఈస్టర్ వేడుకలు



**కోవూరు, ఏప్రిల్ 5ప్రభాతవార్త :** కోవూరులోని వెలసి ఉన్న శారోన్‌ఫిలాలిక్ సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ఆదివారం ఈస్టర్ ప్రార్థనా వేడుకలను ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ డి.రాజేష్ మాట్లాడుతూ ప్రేమకు దయాగుణానికి చిహ్నంగా నిలిచి ప్రపంచాన్ని తన ప్రేమతో నింపిన దేవుడైనయేసు తిరిగి లోకానికి వచ్చిన పవిత్రమైన రోజే ఈస్టర్ పర్వదినమని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంఘ చైర్మన్ పాటూరు జయ ప్రకాష్, వైస్ చైర్మన్ నాగేటి శ్రీనివాసులు, కార్యదర్శి కలిచేటి రాజ్‌కుమార్, కోశాధికారి తొగురు లవకుమార్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, సంఘస్తులు ఉన్నారు.

## బీసీవై పార్టీ ఆధ్వర్యంలో నేటి నుండి రిలే నిరాహార దీక్షలు

– పార్టీ జిల్లా అధ్యక్షుడు బుధవరపు బాలాజీ



**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** బీసీల ఐదు డిమాండ్ల సాధన కోసం బీసీవై పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 6 నుండి 9వ తేదీ వరకు రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షుడు బుధవరపు బాలాజీ పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాలతో ఆదివారం నగరంలోని టౌన్ హాల్ రీడింగ్ రూమ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలాజీ మాట్లాడుతూ బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ ఏప్రిల్ 11న మంగళగిరి బీసీవై పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేపట్టబోతున్నారని వెల్లడించారు. ఈ దీక్షకు మద్దతుగా నెల్లూరు జిల్లా బీసీవై పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 6 నుండి 9వ తేదీ వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా రిలే దీక్షలు చేపట్టబోతున్నామని తెలిపారు. ఈ రిలే దీక్షలకు అన్ని వర్గాల మద్దతు కోరుతూ ఈరోజు బీసీ సంఘాలు బీసీ ఉద్యోగ సంఘాలు కుల సంఘాలుతో ఈరోజు రౌండ్ టేబుల్ సమావేశం జరిపినట్లు తెలిపారు. అన్ని వర్గాలు సంపూర్ణ మద్దతు ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 22వ తేదీ బీసీ సింహగర్జన కార్యక్రమం మంగళగిరిలో లక్షల మందితో బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు అన్ని వర్గాల ప్రజలతో సభను నిర్వహించారని, ఈ సభలో బీసీలకు సంబంధించి ఐదు డిమాండ్లు ప్రభుత్వం ముందు ప్రతిపాదన చేశామన్నారు. మార్చి 31వ తేదీ లోపల ప్రభుత్వం ఐదు డిమాండ్లపై నిర్ణయం ప్రకటించమని గడువు విధించామని, ప్రభుత్వం ఎటువంటి స్పందన తెలియజేయలేదని అన్నారు. అందుకు నిరసనగా ఏప్రిల్ 11వ తేదీ పూలే జయంతి రోజున ఆమరణ నిరాహార దీక్ష చేపట్టబోతున్నారని దీనికి ముందస్తుగా నెల్లూరు బీసీవై పార్టీ రిలే దీక్షలు చేపట్టబోతున్నామని తెలిపారు. అన్ని వర్గాల వారు సంపూర్ణ మద్దతు తెలిపి బోడే రామచంద్ర యాదవ్‌కి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ పిఏసి సభ్యుడు డాక్టర్ గుంజి నరసింహారావు, ఎస్ ఎస్ యాదవ్, స్టేట్ ఈసీ సభ్యుడు సోమ గోపాల్, సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్య, పొలిటికల్ అనలిస్ట్ యనమల నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం మహిళా ప్రధాన కార్యదర్శి పెరుమాళపద్మజ యాదవ్, కార్యదర్శి లలితారాం, బీసీవై పార్టీ రాష్ట్ర యూత్ కోకన్వీనర్ లీలా కృష్ణ యాదవ్, జిల్లా కోకన్వీనర్ మంగళ పురి వెంకటేశ్వర్లు, గుంజి కాసిం, బీసీ సంఘాల ప్రతినిధులు కుల సంఘాల ప్రతినిధులు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 50 లక్షల విలువ చేసే గిరిజనుల దొరువు మాయం

– ఆక్రమణదారుల దౌర్జన్యంపై ఆగ్రహం



**తోటపల్లి గూడూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** మండలంలోని పాపిరెడ్డి పాలెం గ్రామంలో గిరిజనులకు చెందిన యానాద దొరువు మాయమవడం స్థానికంగా కలకలం రేపుతోంది. సుమారు ఒక ఎకరం విస్తీర్ణంలో ఉన్న ఈ దొరువు గతంలో గ్రామ గిరిజనుల జీవనాధారంగా ఉండగా, ప్రస్తుతం ఆక్రమణలతో కనుమరుగవుతున్న పరిస్థితి ఏర్పడింది. దొరువుకు ఉన్న దారి, నీటి కాలువలను కూడా పూర్తిగా మూసివేసి తమ పొలాల్లో కలిపేసుకున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ భూమి విలువ సుమారు రూ.50 లక్షలకు చేరుకోవడంతో కొంతమంది ఆక్రమణదారులు దొరువును అక్రమంగా స్వాధీనం చేసుకుని తమ పేర్లకు మలుచుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఒక ఎకరం విస్తీర్ణం ఉన్న దొరువును కేవలం 20 సెంట్లుగా నమోదు చేయడం అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడుతున్నారు. ప్రభుత్వ రికార్డులను సైతం మార్చి గిరిజనుల హక్కులను కాలరాస్తున్నారని విమర్శిస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి స్థలాన్ని పరిశీలించి ఆక్రమణలను తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. యానాద దొరువును తిరిగి గిరిజనులకు అప్పగించాలని కోరుతూ, లేకపోతే ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి బాధితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## గిట్టుబాటు ధర లేక రైతుల దుస్థితి

– ధాన్యం కొనుగోళ్లలో అవ్యవస్థపై సిపిఎం ఆందోళన



**తోటపల్లి గూడూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తోటపల్లి గూడూరు గ్రామంలో పర్యటించిన నాయకులు రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పంటను పరిశీలించిన సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య మాట్లాడుతూ రైతులు కోసిన పంటను ఆరబెట్టుకునేందుకు కల్లాలు లేకపోవడంతో పాటు ప్రభుత్వ ఆర్బీకే కేంద్రాల ద్వారా సరైన కొనుగోళ్లు జరగక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతవారం మంత్రి నాదెండ్ల మనోహర్ హామీలు ఇచ్చినప్పటికీ పరిస్థితుల్లో మార్పు రాలేదని, కొనుగోలు కేంద్రాల్లో అధికారులు అనవసరమైన అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శించారు. రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవడంతో దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, వారు పుట్టికి రూ.16-17 వేలకే కొనుగోలు చేసి రైతులను నష్టపరుస్తున్నారని తెలిపారు. జిల్లాలో లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతున్నప్పటికీ పరిమిత కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తక్కువ మొత్తమే కొనుగోలు చేయడం ప్రభుత్వ వైఫల్యమని మండిపడ్డారు. అదే ధాన్యాన్ని దళారులు అధిక ధరలకు అమ్ముతూ భారీ లాభాలు పొందుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిబంధనలు సడలించి రైతుల ధాన్యాన్ని నిర్బంధం లేకుండా కొనుగోలు చేయాలని, కేరళ రాష్ట్రం మాదిరిగా క్వింటాలుకు రూ.650 బోనస్ ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బండి సౌరి, ఈదూరు వెంకటయ్యతో పాటు రైతులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఏ పదవి చేపట్టినా ఆ పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు జగజ్జీవన్‌రామ్



**కోవూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** దళితులకు అంబేద్కర్ రాజ్యాంగంలో హక్కులు కల్పిస్తే వాటిని చట్ట రూపంలో అమలు చేయడానికి కృషి చేసిన వ్యక్తి దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్‌రామ్ అని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి కొనియాడారు. కోవూరులోని టీడీపీ కార్యాల యంలోఆదివారం ఆ మహనీయుని జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో జగజ్జీవన్ రామ్ అనేక కీలక మంత్రిత్వ శాఖలు చేపట్టి ప్రతి శాఖలోనూ ఆయన తన ప్రత్యేకత చాటుకున్నారన్నారు. రక్షణ శాఖ మంత్రిగా పాకిస్తాన్‌తో జరిగిన యుద్దంలో మన దేశం గెలవడంలో కీలకపాత్ర పోషించారన్నారు. వ్యవసాయ మంత్రిగా పనిచేసే సమయంలో హరిత విప్లవం కోసం ఎనలేని కృషి చేశారన్నారు. మొట్టమొదటిగా ఆ మహనీయుని కాంస్య విగ్రహాన్ని దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి రామారావు హైదరాబాద్‌లో ఏర్పాటు చేసి ఆయనను గౌరవించారన్నారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చంద్రబాబు నాయుడు జగజ్జీవన్‌రామ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మురళీకృష్ణారెడ్డి, విజయ్‌కుమార్, నరసింహ, గోపాల్, శ్రీహరి, వెంకటేశ్వర్లు, రమణయ్య, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అణగారిన వర్గాల ఆశా జ్యోతి బాబు జగజ్జీవన్ రామ్



**రాపూరు ఏఫ్రిల్ 5ప్రభాతవార్త :** దేశంలో అణగారిన వర్గాల ఆశా జ్యోతి కీ.శే. బాబు జగజ్జీవన్ రామ్ అని రాపూరు మండల బిజెపి అధ్యక్షుడు దూడల పెంచలయ్య తెలి పారు.ఆదివారం బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతిని పురస్కరించుకోని రాపూరు మండల ంలోని తూమాయి రోడ్డులో వున్న బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెంచలయ్య మాట్లాడుతూ బీహర్ రాష్టంలొ దళిత కుటుంబంలో ఏప్రిల్05 1908లో జన్మంచిన ఆయన దేశంలో అత్యధిక కాలం మంత్రిగా పనిచేసి రికార్డు సాధించారన్నారు. దేశానికి ఉప ప్రధానిగా, రక్షణ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా ఆయన 30 సంవత్సరాల పాటు సేవలందించరని చెప్పారు. బాబూ జీగా పిలవబడే ఆయన దేశంలో దళితుల సంక్షేమానికి, అభివృద్ధికి పెద్ద పీత వేశారన్నారు. దళితులకు ఓటు హక్కు కోసం ఆయన పోరాడాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం నాయుడు, రాజశేఖర్, మరియు కార్యకర్తలు వున్నారు.రాపూరు మండల యంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో బాబూ జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను తూమాయిరోడ్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ అనుబంధ సంఘాల ఇన్‌చార్జ్ చింతగుంట అంకయ్య మాట్లాడుతూ భారత దేశ తోలి ఉప ప్రధానిగా జగజ్జీవన్ రామ్ అనేక సేవలు అందించారన్నారు. 30 ఎళ్ళు పాటు భారత దేశ కేంద్ర మంత్రిగా ఆయన సేవలు అందించారని, ఆయన బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా మారారు అని ఆయన సేవలను కోనియాడి ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు మేకా అంకయ్య, ఎలుకచర్ల పుల్లంకయ్య, ఒరుపల్లి వెంకటరమణ, గ్రామస్తులు వున్నారు.

## రాజధాని నిర్ణయం చారిత్రాత్మకం: కేంద్రానికి యువనేత పోతన కృతజ్ఞతలు

**తోటపల్లి గూడూరు, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త):** అమరావతిని శాశ్వత రాజధానిగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై తోటపల్లి గూడూరు మండల యువ నేతలు మొగలిగుంట పోతన హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తిరిగే ఘట్టమని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ సంకల్పబలం ఫలితంగానే అమరావతికి న్యాయం జరిగిందని పేర్కొన్నారు. రాజధాని సాధన కోసం రైతులు చేసిన త్యాగాలకు ఇది సరైన గౌరవమని,ఈ నిర్ణయం రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తుందని పోతన అన్నారు.సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కృషిని కూడా ప్రశంసిస్తూ, పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి, కూటమి నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## చలివేంద్రం ప్రారంభం



**కోట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** కోట మండలం తిన్నెలపూడి గ్రామంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు గండవరం సుష్మారెడ్డి దాతృత్వంతో చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నీళ్లలో చల్లదనం, మనసులో మంచితనం కావాలని కోరారు.

## ఇది ఆర్‌అండ్‌బి రోడ్డేనా

– ఇబ్బందుల్లో వాహనదారులు



**కోట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** కోట మండలం విశ్వనాథపురం అగ్రహారం నుంచి కర్లపూడి గ్రామానికి వెళ్లే ఆర్‌అండ్‌బి రహదారి అంతా కంప్రతుమ్మచెట్ల మయంగా ఉంది. దీంతో కర్లపూడికి రాకపోకలు సాగించే వాహనదారులు అవస్థలు పడుతున్నారు. కంప్రతుమ్మ చెట్లు తగిలి ఆసుపత్రుల పాలవుతామన్న భయంతో రాకపోకలు కొనసాగిస్తున్నారు. గత సంవత్సరం రోజులుగా ఈ రహదారిని కంప్రతుమ్మచెట్లు కమ్మేసినా ఆ శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఈ రోడ్డుపై కంప్రతుమ్మచెట్ల వలన వాహనదారులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆర్‌అండ్‌బి ఏఇ మల్లికార్జునరావును 'ప్రభాతవార్త' వివరణ అడగ్గా.ఆ రోడ్డుకు నిధులు మంజూరయ్యాయని, వారంరోజుల్లోగా టెండర్లు పూర్తవుతాయని తెలిపారు. అనంతరం రోడ్డు మరమ్మతులు చేయిస్తామన్నారు.

## కాలువలో పడి గిరిజనులు మృతి

**కోట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** కోట మండలం వెంకన్నపాలెం గ్రామానికి చెందిన వత్తూరు పెంచలయ్య (21)అనే గిరిజనుడు తిమ్మానాయుడుపాలెం కాలువలో పడి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. పెంచలయ్య చేపల వేటకు వెళుతుండేవాడు.ఆ క్రమంలో కాలువలో పడి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు.

## మూడు నెలలుగా నిలిచిన వేతనాలు

– కూలీల అవస్థలు

**కోట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు మూడునెలలుగా వేతనాలు అందడం లేదు. పనులు చేసిన 15 రోజుల్లో వేతనాలు చెల్లించాలని నిబంధనలు చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం ఆ పరిస్థితులు కనిపించడం లేదు. వేతనాలు కోసం కూలీలు కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. కోట మండలం మద్దాలి, కేశవరం, కోట, తిన్నెలపూడి, గూడలి తదితర గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయి. కానరాని సౌకర్యాల ఉపాధి హామీ పనుల వద్ద వేసవి సౌకర్యాలు కనిపించడం లేదు. ప్రస్తుతం ఎండలు తీవ్రమైనా టెంట్లు, మంచినీటి వసతులు లేవు. కొత్త ఆర్థిక సంవత్సరంలో సౌకర్యాలు వస్తాయని అధికారులు భావిస్తున్నారు. కూలీలు ఇళ్ల వద్ద నుంచే మంచినీళ్లు తీసుకెళుతున్నారు.

## పార్లమెంట్ ఆమోదం ఆనందం : ప్రజల సంబరాలు

– నాపా వెంకటేశ్వర్లు నాయుడు



**కొడవలూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** మండలంలోని కమ్మపాలెం పంచాయతీ సంజీవ్నగర్ గ్రామంలో అమరావతికి మద్దతుగా మహిళలు ఇంటింటా ముగ్గులు వేసి విశేషంగా సంఘీభావం వ్యక్తం చేశారు. "జై అమరావతి" నినాదాలతో గ్రామమంతా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, కోవూరు నియోజకవర్గానికి చెందిన నాయకులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సూచనలతో ఈ కార్యక్రమం నిర్వహిం చబడింది.టిడిపి మండల అధ్యక్షుడు నాప వెంకటేశ్వర్ల నాయుడు ఆధ్వర్యంలో గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రతి ఇంటి ముందు ముగ్గులు వేసి అమరావతికి తమ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా నాప వెంకటేశ్వర్ల నాయుడు మాట్లాడుతూ, ఐదు కోట్ల ఆంధ్రుల కల అయిన అమరావతి సాధనలో పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందడంలో ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కృషి ప్రశంసనీ యమన్నారు. అదేవిధంగామండలానికి పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న నెల్లూరు ఎంపీ, కోవూరు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బొల్లా సతీష్ నాయుడు, బెల్లంకొండ బాబు, దేవా సంజీవరావు, బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు, గుంజి వేణు తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాయుడుపాలెంలో గ్యాస్ మాఫియా దందా

– పేదల హక్కులపై దోపిడి!– ఇంటి వద్దే సిలిండర్ల నిల్వ – హోటళ్లకు అధిక ధరలకు సరఫరా

**కొడవలూరు,ఏప్రిల్ 5ప్రభాతవార్త:** మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో గ్యాస్ సిలిండర్ల అక్రమ రవాణా, నిల్వ వ్యవహారం బహిరంగంగానే కొనసాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన ఇంటినే కేంద్రంగా మార్చుకుని వివిధ కంపెనీల గ్యాస్ సిలిండర్లను ఇతర ప్రాంతాల నుంచి సేకరించి, జిల్లా నలుమూలల హోటళ్లకు అధిక ధరలకు సరఫరా చేస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు.గ్రామస్తుల కథనం ప్రకారం, ఆ వ్యక్తి బెల్ట్ షాప్ నిర్వహిస్తూ పేదలకు మద్యం సరఫరా చేస్తూనే, గ్యాస్ బుకింగ్‌లలో కూడా అక్రమాలకు పాల్పడుతున్నాడు. పేదల పేరుతో గ్యాస్ సిలిండర్లు బుక్ చేసి, వాటిని స్వాధీనం చేసుకుని రూ.2,000 నుంచి రూ.3,000 వరకు ధరలకు హోటళ్లకు విక్రయిస్తున్నట్లు సమాచారం.ఇంకా గ్యాస్ ఏజెన్సీల డెలివరీ బాయ్‌లకు మామూలు చెల్లించి, అన్ని కంపెనీల సిలిండర్లను సులభంగా సేకరిస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా పేదలకు అందాల్సిన సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు అక్రమంగా మళ్లించబడుతుండటంతో నిజమైన లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు.ఇదిలా ఉండగా, సంబంధిత అధికారులు మాత్రం హోటళ్లపై తనిఖీలు నిర్వహిస్తున్నా, ఈ అక్రమ దందా వెనుక ఉన్న నిర్వాహకులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఇది అధికారుల నిర్లక్ష్యమా? లేక మరేదైనా కారణాలున్నాయా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామంలో ఓ చిన్న నాయకుడి ముసుగులో ఈ దందా సాగుతున్నా, అధికారులు, ప్రజాప్రతినిధులు నోరు మెదపకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వ, విక్రయాలకు పాల్పడుతున్న వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకుని పేదలకు న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## చంద్రబాబు నాయకత్వంలో రాజధాని అభివృద్ధి సాధ్యం: నేతలు



**కొడవలూరు,ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం చట్టబద్ధంగా ముందుకు సాగాలంటే టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు నాయకత్వమే అవసరమని టిడిపి నాయకులు పేర్కొన్నారు. మండలంలోని నార్త్ రాజుపాలెం సచివాలయం నుంచి మసీదు, కూడలి వరకు ఆటోలు, బైకులతో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించారు. "జై అమరావతి" నినాదాలతో ప్రాంతం మార్మోగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు మాట్లాడుతూ, మండలంలో రైతులకు ధాన్యం కొనుగోలు సహా ప్రభుత్వం అన్ని విధాలుగా మద్దతు అందిస్తున్నదని తెలిపారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కృషి కూడా అభివృద్ధికి దోహదపడుతోందని చెప్పారు. ప్రాంతీయ అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కరకట మల్లికార్జున్ మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. 2014 నుంచి 2019 వరకు పరిపాలనలో మూడు రాజధానుల ప్రతిపాదనతో రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నం జరిగిందని ఆరోపించారు. ప్రజల విశ్వాసాన్ని ద్రోహం చేశారని విమర్శించారు. రైతులు స్వచ్ఛందంగా ఇచ్చిన భూములతో అమరావతిని అభివృద్ధి చేయాల్సిన బాధ్యతను విస్మరించారని, ప్రజల ఆశలను నెరవేర్చడంలో విఫలమయ్యారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జీవన్ శేఖర్ రెడ్డి,పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ భూలోకం విజయకుమార్, పాటూరి రమేష్ బాబు, కేతు రెడ్డి వెంకట రమణారెడ్డి, తువ్వరా ప్రవీణ్ కుమార్, మయూరి సిద్ధార్థ,బండి కిరణ్ కుమార్, కోవూరు వెంకీ, వినీల్ రెడ్డి, పంది శ్రీనివాసులు,ఎస్ కే జిలాని భాష, మహిళా నాయకురాలు కరకట రమ, లక్ష్మి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగజీవన్ రామ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త** డాక్టర్ బాబు జగజీవన్ రామ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగవలసిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పేర్కొన్నారు. ఆదివారం బాబు జగజ్జీవన్ రావు 118వ జయంతి సందర్భంగా స్థానిక వేదాయపాలెం సెంటర్లోని జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజీవన్ రామ్ దార్శ్నికుడు, పరిపాలన దక్షుడు, గొప్ప రాజకీయ వేత్త అని కొనియాడారు. సుదీర్ఘకాలం సుమారు అర్ధ శతాబ్ద కాలం రాజకీయాలలో ఉంటూ అనేక మంత్రి పదవులు అనంతరం భారత ఉప ప్రధాని పదవిని చేపట్టడం ఆయన ప్రతిభకు నిదర్శనం అన్నారు. ఆయన రాజకీయ జీవితం దేశ సేవకి అంకితం చేసిన మహానేత బాబు జగజ్జీవన్ రామ్ అని అన్నారు. స్వాతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీ తో పాటు సత్యాగ్రహంలో పాల్గొని లాఠీ దెబ్బలు తిన్నారని ఆయన అన్నారు. ఇది ఆయన ధైర్యసహసాలకు, దేశభక్తికి ఉదాహరణ అని కొనియాడారు. పండిట్ జవహర్లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, మురార్జీ దేశాయ్ కాలంలో కీలక పాత్ర పోషిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేశారన్నారు. అనంతరం జగజ్జీ మతం 118వ జయంతి సందర్భంగా కేక్‌ని కట్ చేసారు. సాంఘిక సంక్షేమ శాఖ డిడి శోభారాణి పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పించిన డాక్టర్ నాయుడు



**కావలి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** భారత మాజీ ప్రధాని డాక్టర బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి కార్యక్రమాన్ని ఆదివారం టిడిపి సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్‌నాయుడు ప్రజావైద్యశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభాకర్‌నాయుడు, మాజీ కౌన్సిలర్ షేక్ మస్తాన్‌మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధులు సంఘసంస్కర్త భారతావనికి విశేష సేవలు అందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. దళిత, బడుగు, బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. యువత ఆయన అడుగుజాడల్లో పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్నై ప్రముఖ వైద్యులు గోఫినాథ్, డాక్టర్లు ఎస్.శివకుమార్, లక్ష్మి షాలిని, మాల కొండయ్య వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువసేన క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన మన్నెమాల





**బిట్రగుంట ఏప్రిల్ 5 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలోని రామనాథం క్రీడ మైదానంలో ఆదివారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని బోగోలు, దగదర్తి, అల్లూరు మండలాలకు చెందిన క్రీడాకారులకు నిర్వహించే క్రికెట్ పోటీలను కావలి మాజీ ఏఎంసీ ఛైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి ప్రారంభించారు. మన్నెమాల సుకుమార్ రెడ్డి సహాయ సహకారాలతో క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో వీటిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మూడు మండలాలకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా ఇందులో పాల్గొన్నారు. మూడు రోజులపాటు నిర్వహించే ఈ క్రీడా పోటీల్లో విజేతలకు మొదటి బహుమతిగా మన్నెమాల సుకుమార్ రెడ్డి 30 వేల రూపాయలు, రెండవ బహుమతిగా మాజీ సర్పంచ్ గండూరి మంజుల,శ్రీనివాసులు దంపతులు 20 వేల రూపాయలు, మూడో బహుమతిగా దాసరి కోటయ్య దంపతుల జ్ఞాపకార్థం ఎద్దల హరిబాబు 10 వేల రూపాయలు అందజేయనున్నారు. ఈ సందర్భంగా సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలకు పుట్టినిల్లు అయిన బిట్రగుంట లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేపట్టడం తన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గండూరు మంజుల, శ్రీనివాసులు దంపతులు, మన్నెమాల సుకుమార్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## కాశి అన్నపూర్ణ సత్రం కారుడలను అందజేసిన అమర, తటపర్తి



**కావలి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** స్థానిక జయ ఉష స్కూల్ సమీపంలో నివాసం ఉండే ఆర్యవైశ్య ప్రముఖులు తాళ్లూరు కొండల్ రావు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెంద డంజరిగింది. ఆయన జ్ఞాపకార్థంగా సతీమణి శ్రీరామ్ గిరిజాదేవి కాశీ అన్నపూర్ణ ఆర్యవైశ్య వృదాశ్రమం, తిరుపతి నిత్య అన్నదాన సత్రంలో డైనింగ్‌హాలు డోనర్‌గా 1,25,116రుపాయలు నగదును సత్రం క్యావర్గం సభ్యులు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా ద్వారా సత్రానికి చెల్లించి డైనింగ్ హాల్ డోనర్‌గా వచ్చిన గుర్తింపు కార్డులను ఆదివారం జరిగిన తటపర్తి రమేష్ సన్మాన కార్యక్రమంలో అమరవేదగిరి సుబ్బరాయుడు గుప్తా, తటపర్తి రమేష్ చేతుల మీదుగా ఆందుకోవడం జరిగింది.






## నేటినుండి విజయ డైరీ పాలసేకరణ ధరల పెంపు



**నెల్లూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త-విద్య :** పాడిరైతుల అభున్యతిని దృష్టిలో ఉంచుకుని నేటి నుండి తమ డైరీ పాల సేకరణ ధరలని పెంచడం జరిగిందని విజయడైరీ ఛైర్మన్ ఆర్ వి.ప్రసాద్ చౌదరి తెలిపారు. ఆదివారం ఆయన ప్రభాతవార్తతో మట్లాడారు. విజయ సహకా రైతుల నుంచి కొనుగోలు చేసే గేదె పాలకు కు కేజీ వెన్నకు 800 నుండి 820 పెంచడం జరిగిందని కేజీ పాలకు రూ 1.28 పైసలు. అలాగే ఆవుపాలకు 265 కేజీ ఘనపదార్థములనుండి 290 కేజీ గణపదార్థములకు పెంచామన్నారు. లీటరుకు ఆవు పాల ధర 3 పెంచామని పెర్కొన్నారు.పెంచిన ధరలవల్ల నెలకి ఆరులక్షల మేర డైరీపై అదనపు భారం పడనుందని రైతుల సంక్షేమం కోసం డైరీ నే ఈ భారాన్ని భరిస్తుందన్నారు.జిల్లాలోని రైతాంగం అంతా విజయ డైరీ కి పాలు సరఫరా చేయాలనీ డైరీ చైర్మన్ కొరారు.

## అట్టహాసంగా రెయిన్‌బో స్కూల్ 9 వవార్సికోత్సవం





**బుచ్చి ఏప్రిల్ 5 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీలోని రెయిన్‌బో ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో అట్టహాసంగా 9 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, అపస్మా జిల్లా నాయకులునేలనూతల శ్రీదర్, ఉపాధ్యాయులు, సుబ్బారెడ్డి, కుమార్‌రెడ్డి, దినకర్ , భీమతాటి వెంకటరమణయ్య, వ్యవహారించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కరస్పాండెంట్ చిట్టిబాబు నేతృత్వంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ మాట్లాడుతు రెయిన్‌బో స్కూల్ 9 వసంతాలు పూర్తి చేసుకొని 10 వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా కరస్పాండెం టికి,ఉపాధ్యాయులకు, విద్యార్డులకు తల్లిదండ్రులకు ప్రత్యేకంగా శుభాకాంక్షాలు తెలిపారు.రెయిన్‌బో స్కూల్‌కి గత 5 సంవత్సరాల నుండి ఈకార్యక్రమంలో పాల్గోంటున్నాను. ఈ పాఠశాల దినదిన ప్రవర్ధమానం చెందుతుంది. పాఠశాల పదోతరగతి ఫలితాలలో మండల స్దాయిలో కూడా మొదటి స్దానంలో నిలవడం అభినందనీ యమని అన్నారు. కరస్పాండెంట్ చిట్టిబాబు ఉదయం 5 గంటల నుండి రాత్రి వరకు పాఠశాలలోనే ఉండి విద్యార్డుల పట్ల ప్రత్యేక శ్రద్ద చూపుతారని అన్నారు.అనంతరం నేలనూతల శ్రీదర్ మాట్లాడుతు కార్పోరేట్ పాఠశాలల కరస్పాండెంట్‌లు హైదరాబాద్, విజయవాడ మహానగరాలలో ఉంటారు.కాని ప్రవేటు పాఠశాలల కరస్పాండెంట్స్ స్దానికంగానే వుండి విద్యార్దులపట్ల ప్రత్యేక శ్రద్ద వహిస్తారని అన్నారు. విద్యార్దుల తల్లిదండ్రులు ఒక్కసారి ఆలోచించి ప్రవేటు పాఠశాలలకు చేయూత నివ్వా లని అన్నారు .అనంతరం కరస్పాండెంట్ చిట్టిబాబు మాట్లాడుతు పిల్లల పట్ల కేవలం ఉపాధ్యాయులే కా కుండా తల్లి దండ్రులు కూడా శ్రద్ద చూపించి వారి ఉన్నతికి అండగా నిలవాలని అన్నారు. గత సంవత్సరం మనస్విని అనే చిన్నారికి పదోతరగతిలో మండల ఫస్టు రాగా ఆవిద్యార్దినికి ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి నగదు బహు మతిని అందజేసి ప్రోత్సహించారు. విద్యార్దుల చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి.కూచిపూడి నాట్యాచారి శివశంకర్ మాస్టర్‌ని చైర్‌పర్సన్ అతిధులు సన్మానించారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ ఇలియాజర్,ఉపాధ్యాయులు పాల్గోన్నారు.



## 12న హరినాథపురం బ్రహ్మేశ్వరాలయంలో నూతన రాజగోపాలర కలశ ప్రతిష్ఠ



**నెల్లూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త-వైద్యం** 2019లో శ్రీ వరసిద్ధి వినాయక సుబ్రహ్మణ్యేశ్వర పార్వతి సమేత బ్రహ్మేశ్వరాలయం వేదమూర్తుల చేతుల మీదుగా దాతల సహకారంతో ఆలయ ప్రతిష్ఠాన మహోత్సవం వైభవంగా జరిగింది. అటు తర్వాత నిత్య పూజలు, అభిషేకాలు అందుకుంటున్న స్వామివారికి నిత్యం ధూపదీప నైవేద్యాలతో పాటు మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు, కార్తీక మాస ఉత్సవాలను గత ఏడు సంవత్సరాలుగా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నాము. అలాగే ఆలయం అతి తక్కువ కాలంలోనే దినదినాభివృద్ధి చెందుతూ హరినాథపురం గ్రామస్తులే కాకుండా చుట్టు పక్కల ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు విచ్చేసిన స్వామివారి కృపకు పాత్రులవుతున్నారు. ఈ ఏడాది ముఖ్యంగా స్వామివారి ఆలయ రాజగోపుర శిఖర కలిసా ప్రతిష్ఠాపన మహాకుంభాభిషేక మహోత్సవానికి నిర్వహించాలని సంకల్పించాము. ఆ స్వామివారి ఆశీస్సులతో దైవజ్ఞులు సుముహూర్తాన్ని నిర్ణయించారు. ఈనెల 10వ తేదీ నుంచి మూడు రోజుల పాటు ప్రతిష్ఠాపన మహోత్సవాలకు సంబంధించి యాగాలు యజ్ఞాలు నిర్వహించనున్నారు. అదే విధంగా ఈనెల 12వ తేదీ ఉదయం 6గంటల నుండి 7.41 లోగా జగద్గురువులు శ్రీ కంచి పీఠాధిపతులు శ్రీ విజయేంద్ర సరస్వతి మహా స్వామి వారి దివ్య ఆశీస్సులతో వారి అనుగ్రహ భూషణాలతో వారి ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామి వారి ఆదేశాల మేరకు బ్రహ్మశ్రీ నూతలపాటి సుబ్బయ్య శాస్త్రి నేతృత్వంలో నూతన రాజగోపుర కలిసా ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు కమిటీ సభ్యులు, దాతలు స్థానికులు అందరి సహకారంతో పూర్తి కావడం జరిగింది. ఈ నూతన రాజగోపుర కలిసా ప్రతిష్ఠాపన కార్యక్రమానికికంచి ఆస్థాన సిద్ధాంతి శ్రీ విజయ సుబ్రహ్మణ్యేశ్వర సిద్ధాంతిఆయన శిష్య బృందంతో కలిసి విచ్చేసి మహా కుంభాభిషేక ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. భక్తులు గ్రామస్తులు పెద్ద ఎత్తున విచ్చేసి మహా కుంభాభిషేకంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దాతలు నిర్వాహకులు అర్చక స్వాములు పాల్గొన్నారు.

## పేదల దాహం తీర్చేందుకే ఆర్వో ప్లాంట్



**చిల్లకూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త** చిల్లకూరు శంకర గిరిజన కాలనిలో ఆదివారం ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్ జన్మ దిన పుష్కరించుకుని 200 మంది గిరిజన కుటుంబాలకు 8 లక్షలతో ఆర్వో వాటర్ ప్లాంట్ కాం పౌండ్ వాల్‌ను ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ప్రారంభించారు. అదే విధంగా చిల్లకూరులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పునఃనిర్మాణం పనులను, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ పేద ప్రజలకి స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు గంగా ప్రసాద్ ఏర్పాటు చేయ డం జరిగిందని అదేవిధంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నూతనంగా మౌలిక వసతులు ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. అదే విధంగా చిల్లకూ రు మండలంలో ఉన్న 30 గ్రామ పంచాయతీల్లో గర్భవతులకు, నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలకు పండ్లు ఫలాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా గిరిజన కాల నీలో రామ్ మందిరానికి కాంపౌండ్ వాల్ నిర్మిం చడం టైల్స్ ఏర్పాటు చేసారు.నియోజకవర్గంలో 19 లక్షల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషమని అన్నారు. అనంతరం జ్యోతి కాటా వద్ద ముందుగా కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్ర మంలో పారిశ్రామి కవేత్త, టిడిపి సీనియర్ నాయ కులు తానంకి నానాజీ, దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, చిల్లకూరు పట్టాభిరా మి రెడ్డి,కొండా రామ చంద్రా రెడ్డి, సూరనేని రామచంద్ర రావు, మట్టం శ్రావణిరెడ్డి, లీలావతి, చిన్న, వైఎస్ఆర్ ఓడూరు సత్యనారాయణ రెడ్డి, చిట్టేటి నారాయణ, ఆరికట్ల మ స్తాన్ నాయుడు తదిత రులు పాల్గొన్నారు.



## డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే



**కావలి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయమని ఆయన ఆశాయలు ప్రతిఒక్కరూ ఆచరించాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ 118వ జయంతి సంద ర్భంగా కావలి ట్రంక్‌రోడ్డులోని పెట్రోల్ బంక్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఆదివారం ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ స్వాతంత్ర్య సమరంలో కీలకపాత్ర పోషించి దేశానికి విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. పేద ప్రజలు, దళితుల హక్కుల సాధన కసం ఆయన జీవితాంతం కృషి చేసిన మహనీయులని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. సమాజంలో బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన పోరాటం ప్రతి తరానికి స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. జగ్జీవన్‌రామ్ ఆశయాలను సాధించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని డాక్టర్ బిఆర్.అంబేద్కర్, బాబు జగజ్జీవన్‌రామ్ పేర్లతో నూతన భవనం ఏర్పాటుచేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతి బాబురావు, రాష్ట్ర లీగల్‌సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు, టిడిపి నేతలు ఎగూరి చంద్రశేఖర్, దావులూరి దేవకుమార్, వల్లేరి వెంకట కిరణ్‌కుమార్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మండల అర్యవైశ్య సంఘానికి ఎల్లవేళలా రుణపడి ఉంటా

### రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అడ్మినిస్ట్రేటీవ్ సెక్రటరీ తటపర్తి రమేష్



**కావలి, ఏప్రిల్ 5 ప్రభాతవార :** నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చి కావలి మండల ఆర్యవైశ్యసంఘానికి ఎల్లవేలలా రుణపడి ఉంటానని కావలి మండల ఆర్యవైశ్య సంఘం అద్యక్షులు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అడ్మినిస్ట్రేటీవ్ సెక్రటరీ టిడిపి జిల్లా అధికార ప్రతినిధి తటపర్తి రమేష్ తెలిపారు. శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి కళ్యాణ మండలం నందు ఆదివారం తటపర్తి రమేష్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అడ్మినిస్ట్రేటీవ్ సెక్రటరీగా పదోన్నతి పొందిన సందర్బంగా మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ఆర్యవైశ్య ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని తటపర్తి రమేష్ దంపతులను శాలువాలతో పూలమాలలతో ఘనంగా సత్కరించారు. రమేష్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి వచ్చేందుకు కృషి చేసిన టీజి వెంకటేష్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, అధ్యక్షులు లక్ష్మయ్యలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. ఆర్యవైశ్య భవానికి నెల్లూరు జిల్లా రతపున రూ.25లక్షలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్యకాపరమేశ్వరి దేవస్థానం అద్యక్షులు బచ్చు వీరాస్వామి, ఉపాద్యక్షులు అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్త, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి రామక్రష్ణ, కోశాధికారి కళ్యాణ చక్రవర్తి, లీగల్ సెల్ అడ్వయిజర్ పువ్వాడ ప్రసాద్, సునీల్, మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నాగమాంబాపురం అగ్రహారంలో గ్రామస్తుల మధ్య వివాదం



**బుచ్చి ఏప్రిల్ 5 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలం నాగమాంబాపురం అగ్రహారంలో ఆలయానికి సంబందించిన బొడ్డ రాళ్ళు స్దాపన విషయంలో వివాదం చోటు చేసుకుంది. గ్రామంలో ఉన్న మైనార్టీ కుటుంబాల వారు తాము నివసించే మసీదు ఉండే ప్రాంతాంలో ఇలాంటి రాళ్ల ఏర్పాటు చేయడమేమిటంటు ప్రశ్నిస్తున్నారు. గ్రామానికి దూరంగా గ్రామ సరిహద్దు లో ఏర్పాటు చేసుకోవాలని మీడియా ముందు వాపోయారు.తాము గత కొనేళ్ళుగా గ్రామంలో ఉన్నామని అందరం కలిసి మెలిసి ఐకమత్యంగా ఉన్నామని వారు తెలిపారు. ఈవివాదంపై సమాచారం అందుకున్న స్దానిక తహసిల్దారు పోలీసులు ఘటనా స్దలానికి వెళ్ళి పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడారు. ఇరువురితో మాట్లాడి వివాదం పరిష్కరిస్తామని గ్రామస్తులకు వివరించారు.